పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి: 11 సంచిక: 322 శనివారం 22-08-2026 ఎడిటర్: కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు: 04 వేల: 04




## అమెరికాది 'ఆర్థిక ఉగ్రవాదం': ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటు స్పందన

- సొంత దేశం సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ట్రంప్ ప్రయత్నమని ఆరోపణ
- అమెరికా అప్పు 40 ట్రిలియన్ డాలర్లకు చేరిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఈ విధానాలు అమెరికా ఓటమికే దారితీస్తాయని వ్యాఖ్య



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఆర్థిక హెచ్చరికలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. అమెరికా చర్యలను ఆర్థిక ఉగ్రవాదంగా అభివర్ణించిన ఇరాన్, ఇవి ఆ దేశ పతనానికే దారితీస్తాయని హెచ్చరించింది. - మిగతా 2 లో

# రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

- పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు
- రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ




తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఎ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది



- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర- మిగతా 2 లో

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు

అమెరికా కమిషన్ సంచలన వ్యాఖ్యలు



- ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని యూఎస్సీఐఆర్ఎఫ్ డిమాండ్
- మోహన్ భగవత్ అమెరికా పర్యటనకు ముందు ప్రతిపాదన
- ఆర్ఎస్ఎస్ నేతలకు దౌత్య మర్యాదలు వద్దన్న కమిషన్
- మత స్వేచ్ఛ ఉల్లంఘనలపై ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు
- గతంలోనూ భారత్‌పై యూఎస్సీఐఆర్ఎఫ్ తీవ్ర నివేదిక

ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని అమెరికాకు చెందిన మత స్వేచ్ఛల కమిషన్ - మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి

- మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్
- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి




డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి

# మత్స్యకారుల గల్లంతుపై చంద్రబాబు సీరియస్ ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశం

- కోనసీమ మత్స్యకారుల గల్లంతుపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన ఎస్‌వోపీ అమలు చేయాలని అధికారులకు ఆదేశం
- మత్స్యకారుడు అప్పన్న కోసం గాలింపు ముమ్మరం చేయాలన్న హోంమంత్రి అనిత
- కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విస్తృత గాలింపు చర్యలు
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వ భరోసా




బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారుల గల్లంతు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదని, భవిష్యత్తులో ఇలాంటివి

## స్థానిక పోరుకు జనసేన సై

ఆ వ్యూహం గత ఎన్నికలకే పరిమితమన్న పవన్ కల్యాణ్



- విధివిధానాల రూపకల్పనకు ఎమ్మెల్యేలు, సీనియర్లతో ప్రత్యేక కమిటీ
- సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా స్థానికాల్లో మెరుగైన స్థాయిలో పోటీ
- గత ప్రభుత్వ హయాంలో పోరాడిన శ్రేణుల స్ఫూర్తిని గౌరవిస్తామని హామీ
- కొన్నిచోట్ల కూటమి ధర్మం పాటించడం లేదని ఎమ్మెల్యేల ప్రస్తావన

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తమవుతోంది. - మిగతా 2 లో

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ



- డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?: చంద్రబాబుకు జగన్ సవాల్
- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన వెనుక దేశవ్యతిరేక శక్తులు

మొదటిపేజీ తరువాయి - ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ పెట్టుబడుల సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న విదేశీ పర్యటనలన్నీ భారత్‌పై విద్వేషం చిమ్మే వర్గాలతోనే సాగుతోందని ఆయన ఆరోపించారు. జార్జ్ సోరోస్ వంటి భారత్ వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తులు, సంస్థల నిధులతో నడిచే వేదికల వద్దకే సీఎం వెళుతున్నారని విమర్శించారు. దేశవ్యతిరేక ఐడియాలజీ ఉన్న సంస్థలను కలవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను హెచ్చరిస్తూ... గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాజకీయ నాయకుల మాటలు విని పలువురు అధికారులు చివరకు జైలుపాలు కావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి వల్ల అధికారులకు ఎటువంటి రక్షణ ఉండదని, భవిష్యత్తులో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వచ్చే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

మొదటిపేజీ తరువాయి - పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన నోటీసులకు స్పందిస్తూ, హైదరాబాద్‌లోని కమిటీ ఎదుట హాజరై ఈ మేరకు తన వివరణను సమర్పించారు. తన కుమార్తె అయినంత మాత్రాన ఆమె వ్యక్తం చేసిన రాజకీయ, వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరిని బాధ్యులను చేయడం సముచితం కాదని, అది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఈ సందర్భంగా సురేఖ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, పీసీసీ నాయకత్వం, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణమైన గౌరవం, విశ్వాసం ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తన ప్రమేయం ఏమాత్రం లేదని... ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని కమిటీకి విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

మొదటిపేజీ తరువాయి - శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఎవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.


## అమెరికాది 'ఆర్థిక ఉగ్రవాదం': ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటు స్పందన

మొదటిపేజీ తరువాయి - ఇరాన్‌పై ట్రంప్ ప్రకటించిన ఆర్థిక యుద్ధాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఆ దేశ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఇరాన్ అధికారులు ఆరోపించారు. భారీగా పెరిగిన అప్పులు, వడ్డీల భారం వంటి సంక్షోభాల నుంచి గట్టెక్కేందుకే ట్రంప్ ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించారు. అమెరికా సాగిస్తున్న 'ఆర్థిక ఉగ్రవాదం' ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, వివిధ దేశాల సార్వభౌమాధికారానికి పెను ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు. అమెరికా అప్పులు సుమారు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయని గుర్తు చేస్తూ, ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ఆ దేశ రుణభారాన్ని మరింత పెంచుతాయని విమర్శించారు. ఇరాన్‌కు సహకరించే దేశాలు తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఇరాన్‌ను ఒంటరిని చేసి ఓడించేందుకు మిత్రదేశాలన్నీ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాలను సమకూర్చుకోకూడదని స్పష్టం చేశారు. అయితే, ఇటువంటి విఫల విధానాల వల్ల అమెరికాకు మరిన్ని పరాజయాలు తప్పవని ఇరాన్ దీటుగా సమాధానమిచ్చింది.

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది

మొదటిపేజీ తరువాయి - హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు



మొదటిపేజీ తరువాయి - (యూఎస్సీఐఆర్ఎఫ్) డిమాండ్ చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 29న న్యూయార్క్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భగవత్‌తో పాటు ఆర్ఎస్ఎస్ నేతలకు అమెరికా ప్రభుత్వం ఉన్నత స్థాయి దౌత్య మర్యాదలు ఇవ్వొద్దని కమిషన్ సభ్యులు కోరారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనుబంధ సంస్థలు భారత్‌లో మైనారిటీలపై దాడులకు పాల్పడ్డాయని యూఎస్సీఐఆర్ఎఫ్ ఛైర్మన్ ఆసిఫ్ మహమూద్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆర్ఎస్ఎస్ సభ్యుడేనని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలపై ఆంక్షలు విధించాలని కమిషనర్ జీన్ మిల్స్ సూచించారు. మత స్వేచ్ఛ ఉల్లంఘనలకు బాధ్యులైన ఆర్ఎస్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. మార్చిలో విడుదల చేసిన వార్షిక నివేదికలోనూ భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన యూఎస్సీఐఆర్ఎఫ్.. ఆర్ఎస్ఎస్, రా వంటి సంస్థలపై ఆంక్షలు విధించాలని సిఫార్సు చేసింది. అయితే యూఎస్సీఐఆర్ఎఫ్ ఆరోపణలను భారత్ గతంలోనే ఖండించింది. భారత్‌పై వక్రీకరించిన, ఏకపక్ష చిత్రాన్ని ఆ సంస్థ చూపుతోందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అనుమానాస్పద వర్గాలు, భావజాల కథనాల ఆధారంగా యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదికలు తయారవుతున్నాయని విమర్శించింది. భారత బహుళత్వ సమాజంపై తప్పుడు ముద్ర వేసేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అమెరికాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై పెరుగుతున్న అసహనాన్ని ముందుగా పరిశీలించాలని సూచించారు.

## మత్స్యకారుల గల్లంతుపై చంద్రబాబు సీరియస్ ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశం

మొదటిపేజీ తరువాయి - పునరావృతం కాకుండా పటిష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధానం (రాజూ-ీళుఅఝతీఐ రాజూవతీఛీఅఅస్త్రుతీశీఎవఎబతీవ) అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై గురువారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు పలు కీలక ప్రశ్నలను అధికారులపై సంధించారు. "బోటులో ట్రాన్స్‌పాండర్ ఏమైంది? ఆ బోటు ఒక్కటే ఎందుకు వేటకు వెళ్లింది? గల్లంతైనట్లు సమాచారం ఎప్పుడు అందింది? గాలింపు చర్యలు ఎప్పుడు ప్రారంభించారు?" అంటూ లోతుగా ఆరా తీశారు. కేవలం ఘటన జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ నెల 3వ తేదీన అల్లవరం మండలం ఓడలరేవు తీరం నుంచి ఏడుగురు మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. సాధారణంగా 10 రోజుల్లో తిరిగి రావాల్సి ఉండగా, గడువు దాటినా వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దీంతో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గల్లంతైన బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, వెయ్యి లీటర్ల డీజిల్ ఉన్నాయని, ప్రాథమిక సమాచారం ప్రకారం బోటు విశాఖ లేదా పారాదీప్ వైపు వెళ్లి ఉండవచ్చని జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక లోపాలు, భద్రతా వైఫల్యాలపై దృష్టి సారించాలని సూచించారు.

### గల్లంతైన మత్స్యకారుల వివరాలు:

కోపనాతి రామకృష్ణ (కొమరగిరిపట్నం), సంఘాని తాతారావు (బలుసుతిప్ప), పాలెపు శాంతారావు (ఓడలరేవు), ఏసుదాస్ (అడగట్లపాలెం), కొల్లాటి శ్రీనివాస్ (ఓడలరేవు), కాటాడి సతీశ్ (పశువులంక), కర్రి రాముడు (నక్క రామేశ్వరం). వీరి ఆచూకీ కోసం అధికారులు అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు.

## స్థానిక పోరుకు జనసేన సై.. ఆ వ్యూహం గత ఎన్నికలకే పరిమితమన్న పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి - ఈ ఎన్నికలే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు. సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించిన వ్యూహానికి భిన్నంగా, క్షేత్రస్థాయి బలాబలాలకు అనుగుణంగా ఈ ఎన్నికల్లో జనసేన ప్రభావశీలమైన పోటీ ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన విధివిధానాల రూపకల్పనకు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం శాసనసభ ప్రాంగణంలోని తన కార్యాలయంలో జరిగిన జనసేన శాసనసభ పక్ష సమావేశంలో ఆయన పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో ఎన్నో దాడులు, బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనా ధైర్యంగా నిలబడిన జనసైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తిని ఎప్పటికీ విస్మరించబోమని అన్నారు. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ఈ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. "నామినేషన్ వేయలేని పరిస్థితులు సృష్టించినా, అప్పటి పాలకులను ఎదిరించి పోటీలో నిలిచిన మన శ్రేణుల త్యాగం విలువైనది. వారి స్ఫూర్తికి తగిన గౌరవం దక్కేలా ఈసారి జనసేన నిలబడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, అప్పటి దాష్టిక పాలనను అంతం చేయాలనే లక్ష్యంతోనే జనసేన కేవలం 21 స్థానాలకు పరిమితమై పోటీ చేసిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే పరిమితమని, స్థానిక ఎన్నికల్లో ప్రాంతాలవారీగా రాజకీయ, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, తమ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో జనసేన బలాబలాలను అంచనా వేయాలని ఆదేశించారు. పోటీకి అనువైన స్థానాలను గుర్తించి, పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల కార్యాచరణ, విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది సభ్యులతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కొందరు ఎమ్మెల్యేలు, కొన్ని నియోజకవర్గాల్లో మిత్రపక్షాల నేతల వైఖరి వల్ల శ్రేణుల్లో అసహనం వ్యక్తమవుతోందని, కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, ఈ అంశాలు తన దృష్టిలో ఉన్నాయని, పార్టీ శ్రేణుల మనోభావాలను తప్పక గౌరవిస్తామని హామీ ఇచ్చారు. వారికి రాజకీయంగా అండగా నిలుస్తూ, మెరుగైన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సుదీర్ఘ సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ నాగబాబు, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్ సహా పలువురు జనసేన

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ

మొదటిపేజీ తరువాయి - డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షలో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

## దక్షిణ కొరియాపై కిమ్ సోదరి మాటల దాడి.. అదే సమయంలో క్షిపణుల వర్షం

మొదటిపేజీ తరువాయి - జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకస్మిక ఆదేశాలతో ఈ విన్యాసాల స్థాయిని తగ్గించారని, ఇది దక్షిణ కొరియాను తీవ్ర ఇరకాటంలోకి నెట్టిందని ఆమె ఎద్దేవా చేశారు. యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం, గురువారం కిమ్ యో జోంగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా విన్యాసాల స్థాయిని తగ్గించాలని ఆదేశించారు. దీంతో, సియోల్ తాము ఎంతో ఇష్టపడే 'యుద్ధ క్రీడలను' రద్దు చేసుకోవాల్సిన దీనస్థితిలో పడింది" అని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ పరిణామం దక్షిణ కొరియాకు పెద్ద అవమానమని, అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాల చరిత్రలో ఇంతకుముందెన్నడూ జరగని 'తొలి సమస్య' ఇదేనని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. విన్యాసాల కుదింపును గౌరవిస్తామని చెబుతూనే, మరోవైపు స్వతంత్ర సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటామని చెప్పడం ఆయన ద్వంద్వ వైఖరికి, ఆందోళనకు నిదర్శనమని విమర్శించారు. "అమెరికా అనే క్రూరమైన యజమానిని నమ్ముకున్న దక్షిణ కొరియా అధికారులకు ఇది స్పష్టమైన విపత్తు. అమెరికా భద్రతా సహాయం ఇకపై ఉచితం కాదని ప్రపంచం చూస్తోంది" అంటూ ఆమె తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. కిమ్ యో జోంగ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలోనే ఉత్తర కొరియా క్షిపణుల వర్షం కురిపించింది. గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్యాంగ్యాంగ్ ప్రాంతం నుంచి తూర్పు సముద్రం వైపు సుమారు డజను స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ (జేజూ) ధ్రువీకరించారు. దీనిపై అమెరికాతో కలిసి మరింత విశ్లేషణ జరుపుతున్నామని తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, దక్షిణ కొరియా సైన్యం అప్రమత్తమైంది. ఉత్తర కొరియా నుంచి మరిన్ని ప్రయోగాలు జరిగే అవకాశం ఉందని భావిస్తూ గగనతలంపై నిఘాను పటిష్ఠం చేసింది. అమెరికా, జపాన్‌లతో కలిసి సమాచారాన్ని పంచుకుంటూ, ఎటువంటి కవ్వింపునైనా ఎదుర్కొనేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని జేసీఎస్ స్పష్టం చేసింది.

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి



మొదటిపేజీ తరువాయి - విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

### ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. 'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

### నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

## ఎఫ్ ఎస్ ఎస్ యాప్ ద్వారా
## రైతులు ఎరువులు బుక్ చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి : ఆగస్టు 21** 2026 నుండి రైతులు అన్ని రకాల ఎరువులు తీసుకోవాలంటే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ ఎఫ్ ఎస్ ఎస్ అనే కొత్త యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకొని తీసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అనే యాప్ ప్లే స్టోర్ లో అందుబాటు లో ఉంటుందని తెలిపారు. ఈ యాప్ రైతులు ఇన్స్టాల్ చేసుకొని వారికి అవసరం అయిన ఎరువులు జిల్లా లో ఉన్న ఎరువుల దుకాణాల్లో బుక్ చేసుకొని పొందాలి అని ఒక ప్రకటన లో తెలిపారు. యాప్ లో ఏమైనా సమస్య లు ఉన్నట్లు ఐతే సంబంధిత గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, ఎరువుల డీలర్స్ నీ సంప్రదించాలి అని కోరారు.

## మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

ఏపీఎం సంతోష్ కుమార్.



**మహేశ్వరం, ఆగస్టు 21, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని ఎపిఎం సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మహేశ్వరం మహిళ సమాఖ్య భవనంలో కాజా, బటన్ మిషన్ ను ఖుషి మహిళా సంఘం సభ్యురాలు ముప్పారం మమత కు సిఐఎఫ్ నుండి మంజూరైన రెండు లక్షల విలువ గల మిషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రీ ప్రైమరీ విద్యార్థుల నుండి ఇంటర్మీడియట్, సెకండియర్ వరకు చదువుతున్న పిల్లలకు స్కూల్ యూనిఫామ్ కుట్టి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. స్కూల్ యూనిఫాం కు కాజా, బటన్ ఒకే చోట వేయించడం వల్ల విద్యార్థులకు తొందరగా బట్టలను ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సదుపాయాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహేశ్వరం మండలంలో మోడల్ స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్, మహాత్మ జ్యోతిరావు పూలే, కస్తూర్బా గాంధీ 5600 మంది విద్యార్థులకు బట్టలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఒక సంవత్సరానికి ఒక విద్యార్థికి రెండు నుండి మూడు జతల వరకు కుట్టి ఇవ్వడం జరుగుతుంద ని తెలిపారు. మొత్తం 13 వేల యూనిఫామ్ లను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం అందించే ఇటువంటి స్కీములను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు సురేష్, నర్సింగరావు, యాదయ్య, సరోజ, స్వరూప, రాజబాబు వీఓ ఏలు సుష్మ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

ఏబీవీపీ వనవాసి కో- కన్వీనర్ రాజేష్..




**మహేశ్వరం, ఆగస్టు 21, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** విద్యార్థి మృతికి కారణమైన మహేశ్వరం పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మహేశ్వరం వనవాసి కో- కన్వీనర్ రాజేష్ అన్నారు. శుక్రవారం విద్యార్థి మృతిని నిరసిస్తూ పాలిటెక్నిక్ కాలేజీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కాలేజీలో చదువుతూ ఒక విద్యార్థి చెరువులో పడి మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటున్న అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల పన్నుల ద్వారా వచ్చే నిధులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు విద్యార్థుల భద్రత, భవిష్యత్తు విషయంలో నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. విద్యార్థి మృతికి కారణమైన పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఢిల్లీ భాను, మహేశ్వరం నగర కార్యదర్శి ప్రణీత్, కందుకూరు నగర కార్యదర్శి వినయ్, అభిలాష్ సయ్యద్, రోహిత్, సిద్ధార్థ్, ఉదయ్, జ్ఞానేశ్వర్, కుమార్ విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరులకు ఘన నివాళి
## అర్పించిన టి ఈ ఈ యూ (హెచ్-142)




**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,ఆగస్టు 21(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్--142) ఆధ్వర్యంలో కేటీపీఎస్ ఏ కాలనీలోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. 2020 ఆగస్టు 21న శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రం (ఎస్ ఎల్ బీ హెచ్ ఈ ఎస్)లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల త్యాగాలను నాయకులు స్మరించుకున్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటామని పేర్కొంటూ, అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, సత్యరాజ్, స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, తోలెం కోటేశ్వరరావు, వేణు కుమార్, రాజు, లక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామ అభివృద్ధికి కృషి

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్..



**మహేశ్వరం, ఆగస్టు 21, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** గంగారం గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కేఎల్ఆర్ పేర్కొన్నారు. గ్రామానికి బీటీ రోడ్డు, సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గంగారం పంచాయతీకి నాలుగు లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, మోహన్, దేవ, జయరాం, సోమ్లా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దమ్మపేట రోడ్డులో
## సమస్యలు పరిష్కరించాలని వినతి



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,ఆగస్టు 21(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ బి సి ఎం రోడ్డు నుంచి అయ్యప్పనగర్, శ్రీనివాస కాలనీ మీదుగా ములకలపల్లికి వెళ్లే 33 కేవీ విద్యుత్ లైన్‌ను దమ్మపేట మెయిన్ రోడ్డుకు మార్చాలని, అలాగే దమ్మపేట రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి, మురుగునీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కాల్వ ప్రకాశరావు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలితకుమారికి వినతిపత్రం అందజేశారు. దమ్మపేట రోడ్డులోని జమ్ముల సీతారామిరెడ్డి స్వగృహానికి వచ్చిన డిప్యూటీ మేయర్ లలితకుమారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాల్వ ప్రకాశరావు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతిపత్రాన్ని సమర్పించారు. 33 కేవీ విద్యుత్ లైన్ నివాస ప్రాంతాల మీదుగా వెళ్లడం వల్ల ప్రజలకు ఇబ్బందులు, ప్రమాద భయం ఉందని, దీనిని ప్రధాన రహదారి వైపు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా దమ్మపేట రోడ్డుపై గుంతలను పూడ్చడంతో పాటు మురుగునీటి సమస్యను పరిష్కరించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ ప్రకాశరావు, సత్యనారాయణ, జేసీబీ మధుసూదన్‌రెడ్డి, రాజేంద్రకుమార్, కె. సంజీవరావు, మంగీలాల్, నారాయణరెడ్డి, పెంకె శ్రీను, జెట్టి ఆనందరావు, కృష్ణారెడ్డి, ఎస్‌కే. బిక్షం, పుష్పరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో వేగం పెంచండి

ఎంపీడీవో శారదమ్మ..



**మహేశ్వరం, ఆగస్టు 21, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అభివృద్ధి పనులలో వేగం పెంచాలని ఎంపీడీవో శారదమ్మ తెలిపారు. శుక్రవారం కల్వకోల్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనుల పురోగతి నర్సరీ, జలసిరి ఇందిరమ్మ ఇండ్ల పనులను ఆమె పరిశీలించారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. గడువులోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, వి బి జి రామ్ జి ఈసీ ఆదిత్య రాజ్, సెక్రటరీ వేణు, అనిల్, కొండని లావణ్య, నాయకులు బక్కని రవి పాల్గొన్నారు.

## సర్ రెండవ దశలో
## కార్యకర్తలు కీలకంగా పని చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్




**పోరు తెలంగాణ, మంచిర్యాల, ఆగస్టు 21 :** చెన్నూరు నియోజకవర్గం లో దాదాపు 30 వేల ఓటర్లకు రెండవ దశలో నోటీసులు అందనున్నాయని నోటీసులు అందిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి సరైన సమాధానం చేర్చే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు . కిష్టంపేట గ్రామం బి ఎం ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన రెండవ దశ ఎస్ఐఆర్ వర్క్ షాప్ లో రాష్ట్ర ఎస్ ఐ ఆర్ కన్వీనర్ ఆంథోనీ రెడ్డి గారితో కలిసి ఆయన మాట్లాడారు కొత్త ఓటర్లు ఫామ్ సిక్స్ అదేవిధంగా ఓటు షిఫ్టింగ్ చేసుకునేవారు ఫామ్ 8 అభ్యంతరాలకు ఫామ్ 7 సబ్మిట్ చేయాలని ఆయన కార్యకర్తలకు వివరించారు రెండవ దశ ఎస్ఐఆర్ పూర్తి చేసి తుది జాబితా విడుదల అయ్యేంతవరకు బిఎల్ఎ టూ లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఐ ఆర్ కన్వీనర్ ఆంతోనీ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనకందుల కృష్ణమూర్తి బి ఎల్ ఎ వన్ జాడి తిరుపతి జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్ బోర్ కుట్టి శంకర్ ఠాకూర్ ధన్ సింగ్ సప్పిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాలను
## తనిఖీ చేసిన డీటీడీఓ, ఎస్సై




**పోరు తెలంగాణ మంచిర్యాల ఆగస్టు 21 :** భీమారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతిగృహాన్ని ఐటీడీఏ డీటీడీఓ సురేష్ స్థానిక యస్ ఐ రాజేందర్ తో కలిసి సందర్శించారు. తరగతి గదులు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో గదులు, పరిసరాలను, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అధికారులు విద్యార్థులకు చదువు అవశ్యకత, లక్ష్యాల రూపకల్పన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చల్ల మహేశ్వరరెడ్డి, వార్డెన్ పురుషోత్తం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ వార్డులో వాటర్
## ట్యాంక్ తో నీటి సమస్యకు పరిష్కారం




**పోరు తెలంగాణ, మంచిర్యాల ఆగస్టు 21 :** భీమారం గ్రామంలోని రెండవ వార్డు (పద్మశాలి కాలనీ) లో వాటర్ ట్యాంక్ పెట్టి నీటి సమస్య కు తీర్చారు. వార్డు లో ఉన్న బోరు మోటార్ ఇటీవలే కాలిపోవడం జరిగింది. దీనితో కాలనీవాసులు నీటి కోసం ఇబ్బందులు పడటం చూసి వార్డు మెంబరు రాజమణి ఈ విషయాన్ని సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి నీటి ట్యాంకర్ తో నీటిని సరఫరా చేశారు.

## బెల్ట్ షాపులు తొలగించాలని వినతి




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపల్లి జిల్లా ఆగస్టు 21 శుక్రవారం ఓదెల గ్రామంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్‌షాపులను శాశ్వతంగా నిషేధించాలని కోరుతూ ఓదెల గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులకు గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్‌షాపుల ద్వారా ఇష్టానుసారంగా మద్యం విక్రయిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మద్యం సేవించడం వల్ల అనేక మంది అనారోగ్యానికి గురవుతున్నారని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం విక్రయ కేంద్రాల కారణంగా మహిళలు, వృద్ధులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలో శాంతిభద్రతలు, సామాజిక వాతావరణం దెబ్బతినకుండా బెల్ట్‌షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న అన్ని బెల్ట్‌షాపులను శాశ్వతంగా నిషేధించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై తూడి సురేష్ , రవి,, పి. బన్నీ టి. శ్రీకాంత్, డి. అవినాష్ , లావణ్య, లక్ష్మి తదితరులు సంతకాలు చేశారు.

## అంచనూర్ లో ఎమ్మార్పీఎస్ కమిటీ




**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి ఆగస్టు 21. (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా దోమకొండమండలం అంచనూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్సీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మంతిని సామెల్ మాదిగ సూచన మేరకు కామారెడ్డి అసెంబ్లీ సమన్వయకర్త బట్ట వెంకట్ రాములు మరియు లక్ష్మణ్ ఆరును ఆధ్వర్యంలో అంచనూరు గ్రామంలో గ్రామ కమిటీని నియమించడం జరిగింది ఎమ్మార్పీఎస్ అంచనూర్ గ్రామ అధ్యక్షుడిగాని ఏ.రాజకుమార్ అధికార ప్రతినిధిగా ప్రవీణ్ ప్రధాన కార్యదర్శిగా పొందుర్తి నాగరాజ్ ఉపాధ్యక్షులుగా దోమకొండ రాజు మరియు ఉపాధ్యక్షుడిగా పొందుర్తి అనిల్ మరియు దోర్నాల రాకేష్ కోశాధికారిగా చింద్రాల రాజేష్ కార్యదర్శులుగా కొమ్ము ప్రశాంత్ నర్సింలు పొందుర్తి లింగం వై ప్రభు సహాయ కార్యదర్శులుగా పి పరశురాములు హరీష్ గంగారాం నాగేష్ గుడ్డి బాగానే అనిల్ కార్యవర్గ సభ్యులుగా ఇంకా ఎల్లయ్య పొందుర్తి గంగయ్య కొమ్ము ప్రభు పి మధు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని
## మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా
## కలెక్టర్ కుమార్ దీపక్




**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి// మంచిర్యాల ఆగస్టు 21, 2026** : ఈ నెల 22వ తేదీన జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలోని జైపూర్ లో గల ఎస్.టి.పి.పి. అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య తో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఈ నెల 22వ తేదీన
## జిల్లాలో కోర్టులు ప్రారంభం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య



INVITATION

PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE,
MANCHERIAL DISTRICT
AND
PRESIDENT AND MEMBERS OF BAR ASSOCIATION,
MANCHERIAL

Cordially invite you on the occasion of
Inauguration of

COURT OF JUNIOR CIVIL JUDGE - CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT MANDAMARRI, MANCHERIAL DISTRICT

BY
HON'BLE SRI JUSTICE NAGESH BHEEMAPAKA,
JUDGE, HIGH COURT FOR THE STATE OF TELANGANA,
AND
ADMINISTRATIVE JUDGE OF MANCHERIAL DISTRICT
ON
SATURDAY, THE 22ND DAY OF AUGUST, 2026 AT 09.30 A.M.

SRI KOTHA SATHAIAH,
PRESIDENT, BAR ASSOCIATION,
MANCHERIAL.

SRI A. VEERAIAH,
PRL. DISTRICT AND SESSIONS JUDGE,
MANCHERIAL.

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి// మంచిర్యాల ఆగస్టు 21, 2026** : ఈ నెల 22వ తేదీన జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలో కోర్టులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమాపాక చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును, మధ్యాహ్నం 12 గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.


# ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మెషిన్

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి

**పోరు తెలంగాణ, మంచిర్యాల,ఆగస్టు 21, 20226:** జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు "ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పంపిణీ పథకము" క్రింద ఆటోమేటిక్ కుట్టు మిషన్ లను 100 శాతం రాయితీతో అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు http://tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులకు, అనాద మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెల్లరేషన్ కార్డు / ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రము కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయము గ్రామీణులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ వాసులకు 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 2023-24 సంవత్సరంలో బి.సి. ఓకేషనల్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక లబ్ది పొందిన వారు అర్హులు కారని, పథకము మంజూరు కొరకు దరఖాస్తుదారులు డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత కుల, ఆదాయ, నివాసం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యా అర్హతలు, టైలరింగ్ శిక్షణ / అనుభవం తదితర ధృవీకరణ పత్రాలతో గ్రామీణులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఆన్లైన్ చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించనిచో ఆ ధరఖాస్తు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.



## కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం ఆగస్టు 21 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** పాల్వంచ మండలంలో నిర్మిస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న వివిధ బ్లాకులను కలెక్టర్ పరిశీలించారు. బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్, తరగతి గదులు, ల్యాబొరేటరీ బ్లాక్ తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆయా పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల మేరకు నాణ్యతతో చేపట్టడంతో పాటు, ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం వైద్య కళాశాల ప్రధాన భవనాలు, హాస్టల్ భవనాలు,ఆసుపత్రి,తరగతి గదులు, ల్యాబొరేటరీ బ్లాక్ తదితర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం జిల్లాకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని అన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రతి పనికి నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మిగిలిన నిర్మాణ పనులను కూడా డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు, బోధనా సిబ్బంది, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత వైద్య, ఇంజినీరింగ్, నిర్మాణ శాఖల అధికారులు, నర్సింగ్ కళాశాల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్ లో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21. (పోరు తెలంగాణ న్యూస్:)** : 7వ జాతీయ సామాజిక సేవా వారోత్సవం-2026 లో భాగంగా, తెలంగాణ విశ్వవిద్యాలయం, సౌత్ క్యాంపస్, సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో కామారెడ్డిలోని జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ఎన్జీవో, కామారెడ్డి లో శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యం మధ్య సంబంధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. అంజయ్య బండేలా, హెడ్, సామాజిక సేవా విభాగం, సౌత్ క్యాంపస్, తెలంగాణ విశ్వవిద్యాలయం మాట్లాడుతూ, శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యం ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. ఒక వ్యక్తి శారీరకంగా అనారోగ్యానికి గురైనప్పుడు ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని, అదే విధంగా దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి శారీరక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేకపోవడం కాదని, శారీరక, మానసిక మరియు సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటమే సంపూర్ణ ఆరోగ్యం అని ఆయన పేర్కొన్నారు. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, తగినంత నిద్ర, వ్యక్తిగత పరిశుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. అదే సమయంలో ఒత్తిడిని నియంత్రించడం, భావోద్వేగాలను పంచుకోవడం, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో మంచి సంబంధాలను కొనసాగించడం, అవసరమైనప్పుడు కౌన్సెలింగ్ లేదా నిపుణుల సహాయం పొందడం మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు. హెచ్ఐవిమరియు లైంగికంగా సంక్రమించే వ్యాధుల (స్టిస్ ) విషయంలో కూడా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక మరియు సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి మానసిక మద్దతు, కుటుంబ సహకారం మరియు తగిన వైద్య సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్న హెచ్ఐవి /ఎయిడ్స్ పై సంపూర్ణ సురక్ష ప్రాజెక్ట్ మేనేజర్, ప్రభుత్వ హాస్పిటల్ , హెచ్ఐవి /ఎయిడ్స్ డివిజన్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, హెచ్ఐవి /ఎయిడ్స్ నివారణ, ముందస్తు అవగాహన, పరీక్షలు మరియు అపోహలను తొలగించడంపై తన సందేశాన్ని అందించారు. ఎన్జీవో లు మరియు సామాజిక కార్యకర్తలు సమాజంలోని ప్రజలకు అత్యంత చేరువగా ఉంటారని, అందువల్ల ఆరోగ్య అవగాహన, మానసిక ఆరోగ్య పరిరక్షణ, కౌన్సెలింగ్, ముందస్తు గుర్తింపు, తగిన వైద్య సేవలకు రిఫరల్ మరియు కుటుంబ మద్దతు వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని డా. అంజయ్య బండేలా తెలిపారు. ముఖ్యంగా, "శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయవచ్చు; మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచవచ్చు"అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో డైరెక్టర్లు రవికుమార్, కృష్ణ, సలావుద్దీన్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రతినిధులు, సురక్ష ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, అలాగే ఎన్జీవో సిబ్బంది వెంకట్ లక్ష్మి,అఖిల,నిరోష, లత, నవ్య, మనీష, వినీత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాగం సుజాత యాదవ్‌కి శ్రద్ధాంజలి ఘటించిన జాతీయ బీసీ అధ్యక్షులు



### జాతీయ బీసీ అధ్యక్షులు ఆర్ రామకృష్ణయ్య. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్.



**పోరు తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆగస్టు 21 :** హైదరాబాద్ శేర్లింగంపల్లి నల్లగండ్ల వర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ విల్లాస్ విల్లా నెంబర్ 224 తమ స్వగృహంలో రాగం సుజాత యాదవ్ గారి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి అధ్యక్షుడు ఆర్ కృష్ణన్న మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాగం సుజాత యాదవ్ మృతి చెందడం మహిళా లోకానికి తీరని లోటు అని అన్నారు. ఎంతో చురుకుగా చాకచక్యంగా పనిచేసే ఆమె ఇంత చిన్న వయసులో మరణించడం బాధాకరం అని అన్నారు. బీసీలలో ఓ మంచి నాయకురాలని కోల్పోయామని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు.బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాగం సుజాత యాదవ్ ఎంతో ప్రతిభగల వ్యక్తి అని ప్రజాసేవకురాలని బీసీ మహిళలకు ఆదర్శనీయమని అన్నారు. కొందరు మరణించిన అందరిలో బతికే ఉంటారు అలాంటి కోవకు చెందిన వ్యక్తి రాగం సుజాత యాదవ్. ప్రజా సేవలో క్రియాశీలకంగా పని చేస్తూ తనకంటూ గొప్ప గుర్తింపును సాధించుకొని ఇంకా ఎంతో సాధించాల్సిన సమయంలో ఇలా లోకాన్ని విడిచి వెళ్లిపోవడం అభిమానించే ప్రతి వ్యక్తికి తన ద్వారా స్ఫూర్తి పొందిన ప్రతి వ్యక్తి తన సేవను పొందిన ప్రతి వ్యక్తికి శోకనీయం. ఆమె ఎక్కడున్నా యే లోకాన ఉన్న ఎల్లప్పుడు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రతినిత్యం ప్రజాసేవలో ఉంటూ ప్రజల కొరకు పని చేసే కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన సతీమణిని కోల్పోవడం తీరని శోకాన్ని మిగిల్చిందని ఆయన బాధకి ప్రత్యామ్నాయం లేదని ఆయనకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య , భేరి రామచందర్ యాదవ్, బీసీ యువ నాయకులు రవీందర్ గౌడ్, బీసీ విద్యార్థి విభాగం నాయకులు మోడీ రాందేవ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, సందీప్ యాదవ్, రాజు ముదిరాజ్, నవీన్ యాదవ్, బీసీ కులాల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం శేర్లింగంపల్లి అధ్యక్షులు సాయిలు, కురుమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు శ్రీశైలం కురుమ, మరియు ప్రజా ప్రతినిధులు మాజీ మినిస్టర్లు ఎమ్మెల్సీలుఎంపీలు ఎమ్మెల్యేలు వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు రాగం కుటుంబ సభ్యులు రాగం నాగేందర్ యాదవ్ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని రాగం సుజాత యాదవ్ కి నివాళులర్పించినారు

## భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు




**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి //మంచిర్యాల ఆగస్టు 21, 2026** : జిల్లాలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి, ఆయేపెల్లి గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రీ-సర్వే పనుల పురోగతి క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా కొనసాగుతుందని, రీ-సర్వే ప్రక్రియకు రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.రీ-సర్వే పనులను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ACP వసుంధర యాదవ్ IPS కల్లూరు సబ్ డివిజన్




**ఖమ్మం పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా,కల్లూరు మండలం, ఆగస్టు 21:** ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇనుప చువ్వల దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్ -- దొంగిలించిన ఇనుప చువ్వలు, ఆటో స్వాధీనం ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇనుప చువ్వల దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్ ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాచారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలు దొంగతనం జరిగినట్లు 19.08.2026 మధ్యాహ్నం అందిన ఫిర్యాదు మేరకు ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా 21.08.2026 న దొంగిలించిన ఇనుప చువ్వలను ఆటోలో తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను చింతల సాయి గణేష్ (22), బేతాలపాడు గ్రామం మరియు కిల్లి వెంకటేష్ (25), స్వగ్రామం ఇబ్రాహింబాదు, శ్రీకాకుళం జిల్లాగా గుర్తించడం జరిగింది. నిందితుల వద్ద నుంచి దొంగిలించిన సుమారు 50 కిలోల ఇనుప చువ్వల ముక్కలు మరియు వాటిని తరలించేందుకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు నాచారం బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలను దొంగిలించినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## నా అడుగులటువైపే



ఆకుపచ్చని తనాలను కోరుకుంటే
కాంక్రీట్ శిథిల దృశ్యాలు
దర్శనమిస్తున్నాయిజి
శ్రమైకజీవన సౌందర్యాలను
వీక్షించాలనుకుంటే
కొత్త కొత్త వైరస్ దాడులు వికృతంగా
వికటాట్టహాసం చేస్తున్నాయి
పచ్చని పంట పొలాలు చూడాలనుకుంటే
ఎడారి భూములు వెక్కిరిస్తున్నాయి
ఛిద్రమైన వలస బ్రతుకులు
చిగురించని కొత్త చిగుళ్లు
చదువులమ్మ తల్లి ఒడిలో బడిలో
గురువుల నీడలో చదువుకుందామంటే
పాఠశాల ప్రాంగణాలన్నీ
తాగుబోతుల నిలయాలై
పరిహసిస్తున్నాయిజి
జలధారలతో పుడమి పులకిస్తుందనుకుంటే
కన్నీటి ధారలు వరదలై చెలరేగుతున్నాయి
ప్రస్తుత ధరిత్రి చరిత్ర పఠిస్తుంటే
ప్రతి పూటలోనూ యుద్ధభేరి నినాద నాద
శబ్ద తరంగాలే ధ్వనిస్తున్నాయి



## కాళ్లు లేదా పాదాలు విపరీతమైన నొప్పిగాఉన్నాయా..?అయితే ఈ చిట్కాలను పాటించండి..!



శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసినప్పుడు, వాకింగ్, రన్నింగ్ ఎక్కువ సేపు చేసినా, లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకకు అప్పుడప్పుడు కాళ్ల నొప్పులు వస్తుంటాయి. సాధారణంగా ఒక రోజు విశ్రాంతి తీసుకుంటే ఈ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కొందరికి కాళ్ల నొప్పులు అంత త్వరగా తగ్గవు. పైగా పోషకాహార లోపం, అసౌకర్యవంతమైన పాదరక్షలను ధరించడం, ఆర్థరైటిస్, అధికంగా బరువు ఉండడం వంటి సమస్యలు ఉన్నవారికి కాళ్ల నొప్పులు వస్తే ఇంకా ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది. అయితే ఈ నొప్పులు తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు గాను పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

### ఎప్సం సాల్ట్, నీలగిరి తైలం..

ఒక బకెట్‌లో సగం వరకు గోరు వెచ్చని నీళ్లను తీసుకుని అందులో కాస్త ఎప్సం సాల్ట్‌ను వేసి కలిపి ఆ బకెట్‌లో కాళ్లను ముంచి ఉంచాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచితే నొప్పుల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే వేడి నీటిలో టవల్‌ను ముంచి దాంతో కాపడం పెడుతున్నా కూడా నొప్పులు తగ్గిపోతాయి. కాళ్లు లేదా పాదాల నొప్పులను తగ్గించేందుకు నీలగిరి తైలం బాగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఒక బకెట్ లో వేడి నీటిని పోసి అందులో కొద్దిగా నీలగిరి తైలం వేయాలి. అనంతరం అందులో కాళ్ళను ఉంచాలి. మోకాళ్ళ వరకు కాళ్ళను బకెట్ లో ముంచి ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్ళను అలా ఉంచితే కాళ్ళ నొప్పులు తగ్గుతయి. తర్వాత కాళ్ళను బయటికి తీసి సాధారణ నీటితో కడుక్కోవాలి. దీంతో కాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.


### పుదీనా టీ, మెంతుల నీళ్లు..

నీలగిరి తైలంకు బదులుగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా ఉయోగించవచ్చు. దీంతో కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇక నొప్పి ఉన్న ప్రదేశంపై మంచు ముక్కలు ఉండే ఐస్ ప్యాక్‌తోనూ కాపడం పెట్టినట్లు పెట్టాలి. కొద్ది నిమిషాల పాటు మర్దనా చేసినట్లు ఐస్ ప్యాక్‌ను రాయాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. వాపులు తగ్గుతాయి. కాళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. అలాగే రెండు గ్లాసుల నీటిని తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ మెంతులను రాత్రిపూట నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే ఆ నీటిని తాగాలి. మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

### విటమిన్ డి ఆహారాలు..

విటమిన్ డి లోపం ఉన్నవారిలోనూ కాళ్లు లేదా కండరాలు నొప్పులకు గురవుతుంటాయి. కనుక విటమిన్ డి ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. విటమిన్ డి మనకు ఎక్కువగా చేపలు, మాంసం, కోడిగుడ్డు పచ్చ సొన, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు, సోయా మిల్క్, ఓట్ మీల్ వంటి ఆహారాలలో లభిస్తుంది. అలాగే నిత్యం ఉదయాన్నే కొంత సేపు సూర్యరశ్మిలో నిలబడాలి. దీంతో కూడా మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆయా ఆహారాలను తింటుంటే కాళ్లు, పాదాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

## ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్న హమాస్ మద్దతుదారులు వీడియో



ఇజ్రాయిల్ పార్లమెంట్ కెనెసెట్‌లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ప్రసంగిస్తున్న సమయంలో కొందరు సభ్యులు అడ్డుకున్నారు. ట్రంప్ ప్రసంగం ప్రారంభించిన అయిదు నిమిషాల్లోనే హమాస్‌కు మద్దతు పలుకుతూ ఇద్దరు సభ్యులు నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ఆ ఇద్దరు కెనెసెట్ సభ్యులను బయటకు లాక్కెళ్లారు. ఆ సమయంలో కాసేపు ట్రంప్ తన ప్రసంగాన్ని ఆపారు. చాలా సమర్థవంతంగా భద్రతా సిబ్బంది వ్యవహరించినట్లు ఆ ఘటన తర్వాత ట్రంప్ అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో ఇది చరిత్రాత్మకమైన కొత్త ఆరంభం అన్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూకు ఆయన థ్యాంక్స్ తెలిపారు. నెతన్యహూ ధైర్యం అసామాన్యమైందన్నారు. చర్చలకు సహకరించిన అరబ్ దేశాలకు కూడా ట్రంప్ థ్యాంక్స్ చెప్పారు. ఇదొక అద్భుత విజయం అన్నారు. ఇక ఇజ్రాయిల్‌లో స్వర్ణయుగం మొదలైందని, యావత్ ప్రాంతానికే ఇది స్వర్ణ యుగమన్నారు. ఇజ్రాయిల్ ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుడు ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. పాలస్తీనాను గుర్తించండి అంటూ ఆయన ఓ ప్లకార్డు పట్టుకున్నారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని ఆ సమయంలో స్పీకర్ ఆమిర్ ఓహనా గట్టిగా అరిచారు. నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష ఎంకే సభ్యుడిపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రెండేళ్ల పాటు హమాస్ చెరలో ఉన్న 20 మంది బంధీలు ఇవాళ ఇజ్రాయిల్ చేరుకున్నారు. ఆయుధాల వల్లే శాంతి వెలిసినట్లు ట్రంప్ చెప్పారు. ఆయుధాలు కావాలంటూ ఇజ్రాయిల్ తనను పలుమార్లు కోరిందని, దీంతో ఇజ్రాయిల్ శక్తివంతంగా తయారైందన్నారు. దీని వల్ల శాంతి ఏర్పడినట్లు ట్రంప్ చెప్పారు. శాంతి ఒప్పందం కోసం పనిచేసినవారిలో ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, అడ్వైజర్ జేర్డ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సెక్రటరీ పీట్ హెగ్‌సేత్ కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. కెనెసెట్‌లో ప్రసంగించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. అబ్రహం, ఇసాక్, జాకబ్ దేవతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






## వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి// మంచిర్యాల ఆగస్టు 21, 2026** : వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా మేనేజర్లతో వానాకాలం 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణ, నిల్వలు, సిఎంఆర్ బియ్యం సరఫరా తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ మాట్లాడుతూ వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు జిల్లాలో అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి, వాటిని అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న సి.ఎం.ఆర్. బియ్యాన్ని త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని, నిర్దేశిత గడువులోగా సి.ఎం.ఆర్. బియ్యం అందజేయని మిల్లర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం.ఆర్. బియ్యం బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కఠినంగా చర్యలు చేపట్టాలని, బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి 2022-23కు సంబంధించిన వేలం ధాన్యం బకాయిలను నిర్ణీత గడువులోగా పూర్తిగా చెల్లించాలని, గడువులోగా బకాయిలు చెల్లించని సంబంధిత వ్యక్తులు/మిల్లర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని ఎఫ్.పి. షాపులలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని నిబంధనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. వానాకాలం ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేస్తూ, ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:ఆగస్టు 21.(పోరు తెలంగాణ న్యూస్** : శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్. తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్. నీటి పారుదల శాఖ ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా సమావేశం





**పోరు తెలంగాణ,మంచిర్యాల, 21-08-2026:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల జేఏసీ (టీజీజేఏసీ ) మంచిర్యాల ఆధ్వర్యంలో ఈ రోజు 21-08-2026న టీఎన్జీవో మీటింగ్ హాల్, మంచిర్యాలలో టీజీజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో అన్ని ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు మరియు వివిధ శాఖల ప్రతినిధులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలు మరియు ప్రభుత్వం పరిష్కరించాల్సిన ప్రధాన డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘాలన్నీ ఐక్యంగా కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో ప్రధానంగా క్రింది డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు:

**2వ పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి.**

ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డి ఎ లను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఈ హెచ్ ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీం )ను సమర్థవంతంగా మరియు తక్షణమే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయడానికి ప్రతి నెల రూ.2,000 కోట్లను విడుదల చేసి, ఉద్యోగుల బకాయిలను త్వరితగతిన చెల్లించాలి. ఉద్యోగుల సీపీస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ) సమస్యను పరిష్కరించి, ఉద్యోగులకు న్యాయం చేయాలి. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లకు తగిన గుర్తింపు (రికగ్నిషన్ ) కల్పించి, వాటి సమస్యలను అధికారికంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లు ఉద్యోగుల ఆర్థిక, సామాజిక మరియు సేవా ప్రయోజనాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలని సమావేశం అభిప్రాయపడింది. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిగణించి, చర్చల ద్వారా తక్షణ పరిష్కారం చూపాలని టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా ప్రతినిధులు కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన తదుపరి కార్యాచరణను సంఘాల నాయకులతో సమన్వయం చేసుకుని చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం లో టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా సెక్రటరీ జనరల్ శ్రీమతి వనజా రెడ్డి స్టేట్ వైస్ చైర్మన్ పర్వతి సత్యనారాయణ మంచిర్యాల జాక్ కో చైర్మన్ లు శ్రీనివాస్ రావు దేశ్ పాండే, బట్టరీ వెంకటేశ్వర్ , సుమిత్, పుప్పాల హనుమంతరావు,శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, దుర్గా ప్రసాద్, భూముల రామ్మోహన్, బొడ్డు శ్రావణ్ కుమార్, సుధాకర్, పత్తి సత్తయ్య డిప్యూటీ చైర్మన్ లు సూరినేని గంగాధర్, బి రవీందర్ ఎస్ కిషన్, ఏ సునీత, నాగుల గోపాల్ పబ్లిసిటీ సెక్రటరీ రాంకుమార్ సెక్రటరీ లు సత్యనారాయణ ,తిరుపతి, రాంకుమార్,వెంకటేష్ సీపీస్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఏ రాజేందర్ టీఎన్జీఓ నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్ రూ.2.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం: వైరా సిఐ





**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, ఆగస్టు 21:** తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు ఇంటి చోరీ కేసులను తల్లాడ పోలీసులు ఛేదించారని, ఈ కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వైరా సిఐ వెంకటప్రసాద్ తెలిపారు. రెండు ఇంటి చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న జంగాల స్వరూప్ కుమార్ ఏ శాంతి స్వరూప్ ఏ వినయ్ కుమార్, వయస్సు 41 సం,,ను శుక్రవారం ఉదయం తల్లాడ బస్ స్టాండ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. ఏప్రిల్ 11న గంగదేవిపాడు గ్రామానికి చెందిన సిలివేరు నరసింహారావు వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లగా, ఆయన భార్య కూలి పనికి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన నరసింహారావు ఇంటి వాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని ఇనుప బీరువాను కూడా పగులగొట్టి, అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా, గంగదేవిపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇనుప బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు వెల్లడించాడు.

**అదేవిధంగా...తల్లాడ ఎస్సై**

ఎన్.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిందితుడి విచారణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు తల్లాడలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు బంగారు ఉంగరాలను చోరీ చేసినట్లు వెల్లడించాడని తెలిపారు. అనంతరం ఆ బంగారు ఉంగరాలను గన్నవరం ప్రాంతంలోని ఞా.=. బంగారం దుకాణంలో విక్రయించినట్లు విచారణలో తెలిపారన్నారు.

**నిందితుడి నేర చరిత్ర**

దర్యాప్తులో నిందితుడికి గతంలో కూడా పలు చోరీ, ఇంటి దొంగతనం కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై నమోదైన పాత కేసుల వివరాలను సంబంధిత పోలీస్ రికార్డుల ద్వార పరిశీలించినట్లు, నిందితుడి ప్రమేయం ఉన్న ఇతర ఆస్తి నేరాలను కూడా గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను పంచుల సాక్షుల సమక్షంలో చట్టపరమైన విధానంలో స్వాదీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గౌరవ న్యాయస్థానం ఎదుట రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

**తల్లాడ పోలీసుల విజ్ఞప్తి**

ప్రజలు ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో బహిరంగంగా ఉంచకుండా తగిన భాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో సొరుగువారికి సమాచారం ఇవ్వడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా చోరీలను నివారించవచ్చని తెలిపారు.

# శత్రువు వెన్నులో వణుకుపుట్టించేలా.. 850 కామికేజ్ డ్రోన్లను కొనుగోలు చేయనున్న భారత్! వీటి ప్రత్యేకత ఇదే..




ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలతో, భారత సైన్యం 850 ఆత్మాహుతి (లూటరింగ్ అటాక్) డ్రోన్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డ్రోన్‌లు త్రివిధ దళాలను, ప్రత్యేక దళాలను బలోపేతం చేస్తాయి. భవిష్యత్తులో 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని సైన్యం యోచిస్తోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలను ఆధారంగా చేసుకుని, భారత సైన్యం 850 ఆత్మాహుతి డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ డ్రోన్‌లను త్రివిధ రక్షణ దళాలు, ప్రత్యేక దళాలను బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. భారత సైన్యం ప్రతిపాదన సేకరణ చివరి దశలో ఉంది. ఈ నెల చివరి వారంలో జరగనున్న డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఉన్నత స్థాయి సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రతిపాదన కింద దేశీయంగా అభివృద్ధి చేయబడిన లాంచర్లతో కూడిన సుమారు 850 లూటరింగ్ అటాక్ డ్రోన్‌లను సైన్యానికి అందించనున్నారు. భారత సైన్యం ఇప్పటికే వివిధ వనరుల నుండి సేకరించిన ఇటువంటి డ్రోన్‌లను పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఇప్పుడు భవిష్యత్తులో దాని అన్ని పోరాట విభాగాలను సన్నద్ధం చేయడానికి సుమారు 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. సైన్యంలోని ప్రతి పదాతిదళ బెటాలియన్‌లో ఇప్పుడు ఒక అశ్విని ప్లాటూన్ ఉంటుంది. ఈ ప్లాటూన్ శత్రు స్థానాలపై దాడి చేయడానికి, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో ఉపయోగించే డ్రోన్‌లను నిర్వహించడానికి బాధ్యత వహిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత సైన్యం విస్తృతంగా డ్రోన్‌లను ఉపయోగించింది. ఆపరేషన్ మొదటి రోజున భారత్ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలలో ఏడింటిని నాశనం చేసింది. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ చర్య జరిగిన విషయం తెలిసిందే.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఆ విషయం 10 గంటల ముందే తెలుస్తుంది.. రైల్వే శాఖ అధికారిక ప్రకటన



రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న రైలు టిక్కెట్ల ధృవీకరణ వివరాలు, తొలి రిజర్వేషన్ చార్ట్ రైలు బయల్దేరడానికి 10 గంటల ముందే విడుదల అవుతుంది. ప్రయాణికులు చివరి నిమిషంలో ఆందోళన చెందకుండా, తమ సీటు లేదా బెర్త్ ఖరారైందా లేదా అని ముందుగానే తెలుస్తుంది. ఎక్కడికైనా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే చాలా మంది చేసే పని రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడం. కొంతమంది రెండు మూడు రోజుల ముందే టిక్కెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. అయితే అప్పటికే ఆ రైలు టిక్కెట్లు అయిపోయి ఉంటే, వెయిటింగ్ లిస్ట్‌లో ఉంటారు. అలా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి సీట్లు బుక్ అయ్యాయా లేదా అనేది రైలు బయలుదేరే సమయానికంటే 10 గంటల ముందే తెలిసిపోతుంది. ప్రయాణికుల రిజర్వేషన్ వివరాలతో కూడిన తొలి జాబితాలను రైలు బయల్దేరే సమయానికంటే 10 గంటల ముందే సిద్ధం చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించిన రైల్వే శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. దూర ప్రాంతాల నుంచి వేరే స్టేషన్లకు వెళ్లి రైలును అందుకోవాల్సినవారికి తమ బెర్తు, సీటు ఖాయమైందో లేదో స్పష్టంగా తెలిస్తే చివరిక్షణంలో హైరానా పడాల్సిన పనిలేకుండా రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తెల్లవారుజామున 5.01 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య బయల్దేరే రైళ్లకు తొలి చార్టును ముందురోజు రాత్రే రూపొందిస్తారు. మధ్యాహ్నం 2.01 గంటల నుంచి రాత్రి 11.59 గంటల వరకు, అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య బయల్దేరే రైళ్ల తొలిచార్టును ఇదే విధంగా తగినంత ముందుగా రెడీ చేస్తారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని జోనల్ కార్యాలయాలకు రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాలిచ్చింది.

# ఆర్‌బీఐ మరో బిగ్ డెసిషన్.. ఈఎంఐలు, లోన్లు, క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్..




ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. సిబిల్ స్కోర్ రిపోర్టింగ్ విషయంలో పలు మార్పులు చేసింది. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు సిబిల్ స్కోర్ ఎంత ముఖ్యమనేది మనందరికీ తెలిసిందే. మినిమం 700 సిబిల్ స్కోర్ లేకపోతే మీకు లోన్లు, క్రెడిట్ కార్డులు రావు. క్రెడిట్ స్కోర్ ఆర్థికపరంగా ఎంత ముఖ్యమనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీరు ఫైనాన్షియల్‌గా ఎలా ఉన్నారనేది మీ క్రెడిట్ రిపోర్టును చూస్తే తెలిపిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితిని క్రెడిట్ రిపోర్టుతో ఎవరైనా అంచనా వేయవచ్చు. లోన్లు, క్రెడిట్ కార్డు పొందాలనుకునేవారికి సిబిల్ స్కోర్ అనేది అత్యంత ముఖ్యం. ఇప్పుడు క్రెడిట్ రిపోర్ట్‌కు సంబంధించి ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వారానికి ఒకసారి బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు క్రెడిట్ రిపోర్ట్ డేటాను సిబిల్ బ్యూర్‌కు అందించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనల్లో ఇప్పుడు మార్పులు చేసింది. కొత్త నిబంధనలు వచ్చే ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.


**ఒక నెల నుంచి వారం వరకు..**

గతంలో నెలకు ఒకసారి బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు నెలకు ఒకసారి మాత్రమే కస్టమర్ల క్రెడిట్ రిపోర్టును అప్డేడ్ చేసి బ్యూరోకు పంపించాల్సి ఉండేది. కానీ ఈ ఏడాది జనవరి 1 నుంచి దానిని 15 రోజులకు మార్చారు. 15 రోజులకు ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్ చేసేలా ఆర్బీఐ ఆదేశాలిచ్చింది. ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి వారానికి ఒకసారి డేటాను ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మోసాల గుర్తింపును మెరుగుపర్చడం, వినియోగదారులకు ఖచ్చితమైన సమాచారం అందుతుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజాగా విడుదల చేసిన క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టింగ్ డైరెక్షన్స్,2025 మసాయిదా సవరణలో ఈ మార్పులను ఆర్బీఐ విడుదల చేసింది.

**వారం రోజుల్లోనే పెరుగుదల**

గతంలో మీరు లోన్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో ముందస్తుగా చెల్లించినా లేదా క్రెడిట్ కార్డు బిల్లును ముందుగా క్లియర్ చేసినా సిబిల్ స్కోర్‌లో అప్డేట్ కావడానికి చాలా టైమ్ పట్టేది. అప్డేట్ అవ్వడానికి 30 నుంచి 40 రోజులు పట్టేది. ప్రస్తుతం అమల్లో ఉన్న 15 రోజులు పీరియడ్ వల్ల కూడా టైమ్ పడుతుంది. కానీ వారంలోనే అప్డేట్ అవ్వడం వల్ల మీ సిబిల్ అప్‌డేట్ అవ్వడానికి ఎక్కువ సమయం పట్టదు. మీరు ముందుగానే బిల్లు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ వెంటనే అప్‌డేట్ అవుతుంది. ఇక మీ క్రెడిట్ స్కోర్ ఆధారంగా బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్‌లు, టాప్-అప్‌లు లేదా క్రెడిట్ కార్డ్‌లను ఆఫర్ చేస్తూ ఉంటాయి. మీ సిబిల్ స్కోర్ త్వరగా అప్డేట్ వల్ల మీకు లోన్లు త్వరగా మంజూరయ్యే అవకాశలు ఉంటాయి. అంతేకాకుండా తక్కువ వడ్డీకే మీకు లోన్లు లభించే అవకాశం ఉంటుంది.

# ఎస్ఎన్ఎల్ నుంచి మార్కెట్‌ను షేక్ చేసే చీపెస్ట్ రీఛార్జ్ ప్లాన్.. రోజుకు రూ.5తో అన్నీ ఫ్రీ..




త్వరలో క్రిస్మస్, న్యూఇయర్ లాంటి వరుస పండుగలు వస్తున్న క్రమంలో టెలికాం కంపెనీలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. రీఛార్జ్ ఆఫర్లు, డిస్కౌంట్లను మొబైల్ వినియోగదారుల కోసం తీసుకొస్తున్నాయి. ప్రైవేట్ కంపెనీలకు పోటీగా ప్రభుత్వ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కూడా ప్రత్యేక ఆఫర్లను తీసుకొస్తుంది. కొత్త ఏడాది వచ్చేస్తోంది. చాలా వస్తువుల ధరలు మారనున్నాయ్. కొన్ని వస్తువుల ధరలు పెరగనుండటంతో ప్రజలపై అదనపు భారం పడనుంది. రూపాయి పతనంతో మొబైల్ ధరలు వచ్చే ఏడాది పెరగనుండగా.. రీచార్జ్ ధరలను కూడా భారీగా పెంచేందుకు టెలికాం కంపెనీలు రెడీ అవుతున్నాయి. దీంతో మొబైల్ మెయింటెనెన్స్ మరింత పెరగనుంది. ప్రైవేట్ కంపెనీలు రీఛార్జ్ ధరల పెంపుకు రంగం సిద్ధం చేసుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా తక్కువ ధరకు రీఛార్జ్ ప్లాన్స్‌ను తెస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన మరో చవకైన ఓ ప్లాన్ గురించి తెలుసుకుందాం.

**రోజుకు రూ.5తో చౌకైన ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ కొత్తగా రూ.347 ప్లాన్ తీసుకొచ్చింది. 50 రోజుల వ్యాలిడిటీతో కూడిన ఈ ప్లాన్‌లో ఆన్ లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చు. ఇక రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటాతో పాటు 100 ఎస్ఎంఎస్‌లు పంపుకునే సౌకర్యం ఉంది. అంటే రోజుకు రూ.5 కంటే తక్కువ ధరతో మీకు ఈ ప్లాన్ లభిస్తుంది. ప్రైవేట్ కంపెనీల రీఛార్జ్ ధరలు పెరుగుతున్న క్రమంలో వినియోగదారుల ఖర్చులు తగ్గించేందుకు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ తీసుకొచ్చింది. ప్రైవేట్ టెలికాం కంపెనీలలో 50 రోజుల ప్లాన్ అంటే రూ.500 వరకు రీఛార్జ్ ఉంటుంది. కానీ అదే బీఎస్ఎన్ఎల్ రూ.150 తక్కువ ధరలో అందిస్తుంది. ఇక త్వరలో క్రిస్మస్ వస్తున్న క్రమంలో మరో ప్రత్యేక ప్లాన్ విడుదలకు బీఎస్ఎన్ఎల్ రెడీ అవుతోంది.

**త్వరలో బీఎస్ఎన్ఎల్ 5జీ**

కొత్త ఏడాదిలో దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 5జీ సర్వీసులను ప్రారంభించనుంది. ఇటీవలే లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసి ఓ మైలురాయి సాధించింది. వీటినే 5జీకే మార్చనున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన కేంద్రాల్లో 5జీ సర్వీసులను ప్రారంభించనుంది.

# నిలిచిపోనున్న యూపీఐ, ఏటీఎం సేవలు.. బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్




దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన కోటక్ మహీంద్ర బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేశాయి. ఆదివారం సిస్టమ్ మెయింటెనెన్స్ కారణంగా కొన్ని గంటల పాటు ఆన్‌లైన్ సేవలు నిలిచిపోనున్నాయి. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు నిలిచిపోనున్నాయి. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన కోటమ్ మహీంద్రా బ్యాక్ తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 21న ఆన్‌లైన్ డిజిటల్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని తెలిపింది. ఆ రోజున ఉదయం 3.30 గంటల నుంచి 4.30 గంటలకు వరకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని కస్టమర్లకు సూచనలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. మెయింటెనెన్స్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని వల్ల ఏయే సేవలు నిలిచిపోతాయనేది కూడా ప్రకటనలో వివరించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

**నిలిచిపోనున్న సేవలు**

కోటక్ బ్యాంక్ పాత యాప్ పనిచేయదు. ఇక కొత్త యాప్ కూడా వర్క్ అవ్వదు. అలాగే కోటక్ 811 అప్లికేషన్ సేవలు కూడా నిలిచిపోతాయి. ఇక నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం సేవలు కూడా నిలిచిపోతాయి. ఇక ఇతర అనుబంధ అన్‌లైన్ సేవలు కూడా ఆగిపోతాయి. అయితే రూ.20 వేలకు తక్కువగా ఉండే ఏటీఎం ట్రాన్సాక్షన్లపై ప్రభావం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంక్ స్పష్టం చేసింది. కస్టమర్లు ముందే అలర్ట్ అయి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. అవసరమైన సేవలు ముందే పొందాలని పేర్కొంది. నాణ్యమైన సేవలు అందించేందుకు బ్యాంకింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది.

**హెచ్‌డీఎఫ్ సేవలు బంద్**

ఇక హెచ్‌డీఎఫ్‌సీ ఆన్‌లైన్ సేవలు ఈ నెల 21వ తేదీన అర్ధరాత్రి 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిలిచిపోతున్నాయి. ఆన్‌లైన్ సేవలైన యూపీఐ, నెట్ బ్యాంకింగ్ సేవలు బంద్ కానున్నాయి. మెయింటెనెన్స్ కారణంగా సేవల్లో అంతరాయం ఏర్పడనుంది.

# గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందా..? ఒక్క దెబ్బకు డౌట్లన్నీ క్లియర్ చేసిన FSSAI



గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందనే పుకార్లపై స్పందించింది. దేశంలో లభ్యమయ్యే గుడ్లు సురక్షితమైనవని, క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయనడానికి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేసింది. గుడ్లలో నైట్రోఫ్యూరాన్ మెటబాలైట్స్ ఉన్నాయన్న వార్తలను ఖండించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. గుడ్డు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చిన్నతనం నుంచి అందరూ వినే ఉంటారు. ఎంతో మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల్లో గుడ్డు ముందు ఉంటుంది. అలాంటి గుడ్డు గురించి కొన్ని రోజులుగా పలు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందంటూ.. గుడ్లను క్యాన్సర్‌కు ముడిపెడుతూ సోషల్ మీడియాలో పలు పోస్టులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూ×%) స్పందించింది. అవన్నీ తప్పుడు వార్తలంటూ కొట్టిపారేసింది. దేశంలో లభ్యమవుతోన్న గుడ్లు సురక్షితమైనవి అంటూ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వాటిల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయని చెప్పేందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేసింది. దీంతో గుడ్డపై ఉన్న డౌట్లు అన్ని ఒక్క దెబ్బకు క్లిక్ అయిపోయాయి. మన దేశంలో విక్రయించే గుడ్లలో నైట్రోఫ్యూరాన్ మెటబాలైట్స్‌ను గుర్తించినట్లు కొన్నిరోజులుగా పలు పోస్టులు వెలుగులోకి వచ్చాయి. 2011లో తీసుకువచ్చిన ఆహార భద్రత నిబంధలన ప్రకారం.. పౌల్ట్రీ, ఎగ్ ప్రొడక్షన్ జరిగే అన్ని దశల్లో నైట్రోఫ్యూరాన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు వెల్లడించారు.

# ఎంత సంపాదిస్తున్నా.. పొదుపు చేయలేకపోతున్నారా? ఈ అలవాట్లు మార్చుకోండి.. మీ డబ్బు కొండలా పెరుగుతుంది!



చాలా మంది మంచి ఆదాయం సంపాదిస్తున్నా, పొదుపు చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. ఖరీదైన ఫోన్‌లు, %జువీ×%లు, సోషల్ మీడియా పోలికలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి అలవాట్లే దీనికి ప్రధాన కారణాలు. ఈ అలవాట్లను గుర్తించి, వాటిని మార్చుకుంటేనే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. చాలా మంది నెలకు రూ.లక్ష సంపాదించినా.. నెలాఖారుకు వచ్చేసరికి అప్పులు చేస్తుంటారు. పొదుపు అనే మాట మర్చిపోతారు. అది ఇంట్లో వివాదాలకు కారణం అవుతూ ఉంటుంది. ఏదైన అనుకోని ఆపద వస్తే ఇతరుల వద్ద చేయి చాపకతప్పదు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు చాలా మంది డబ్బు పొదుపు చేయాలనుకుంటారు. కానీ కేవలం అనుకుంటారు వాస్తవానికి వచ్చేసరికి చేయరు. మరి పొదుపు చేయకుండా అడ్డుపడుతున్న విషయాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఖరీదైన ఫోన్లు, ఇంటర్నెట్, నెట్‌ఫ్లిక్స్, ఫుడ్ డెలివరీ లేదా ఫిట్‌నెస్ యాప్‌ల కోసం ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. కచ్చితంగా అవసరం అయితేనే వీటిని ఎంచుకోవాలి. ప్రజలు మొదట డబ్బు ఆదా చేసి, ఆ తర్వాత వస్తువులు కొనేవారు. నేడు ముందుగా %జువీ×%లు తీసుకుంటారు, తరువాత పొదుపు చేస్తారు. ఈఎంఐల కారణంగా రూ.70,000 ఫోన్ %జువీ×%లో చౌకగా అనిపిస్తుంది, కారు, ఇంటి %జువీ×%లు కలిసి ఆదాయంలో గణనీయమైన భాగాన్ని తీసుకుంటాయి. %జువీ×%లు పొదుపు చేయనియవు. ముందుగా ఈఎంఐలు తగ్గించుకోవాలి, పూర్తిగా వదిలించుకోవాలి. అప్పుడే మీరు పెద్ద మొత్తంలో డబ్బు పొదుపు చేయగలుగుతారు. గతంలో ప్రజలు తమను తాము తమ పొరుగువారితో పోల్చుకునేవారు. ఇప్పుడు వారు తమను తాము %×అర్ఘుస్త్రతీఘఎ%లో వేలాది మందితో పోల్చుకుంటున్నారు. మంచి ఇళ్ళు, విదేశీ ప్రయాణం, ఖరీదైన కార్లు ఇలా ప్రతిదీ సోషల్ మీడియాలో ఇతరుల్లా కనిపించాలని అనుకుంటున్నారు. ఈ ఒత్తిడి మనం అవసరం లేనప్పుడు కూడా ఖర్చు చేయవలసి వస్తుంది. ఈ అలవాటును మార్చుకోవాలి. వీప్రజలు 20-30 సంవత్సరాలు ఒకే ఉద్యోగం చేసేవారు. నేడు ఎప్పుడైనా ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్టు, తరచుగా ఉద్యోగ మార్పులు ఒక సాధారణ భయం. అందువల్ల ప్రజలు దీర్ఘకాలిక పెట్టుబడుల జోలికి వెళ్లడం లేదు.